కఠిన చట్టాలు రావాలి

పెద్దఅంబర్‌పేట, ఆగస్టు 18: కోల్‌కతాలో వైద్యురాలిపై లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలని రంగారెడ్డి జిల్లా యాంటీ కరప్షన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మోత్కూరి కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దిశ తరహాలో ఓ వైద్యురాలిపై లైంగికదాడికి పాల్పడటం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకురావాలని కోరారు. ప్రభుత్వాలు మరిన్ని కఠినమైన చట్టాలను తీసుకురావాలని, ఈ తరహా ఘటనలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయం

మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కడ్తాల్, ఆగస్టు 18: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, దివంగత మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి కల్వకుర్తి నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కడ్తాల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో, కిష్టారెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వివిధ పార్టీలు, యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పర్యాయాలు కల్వకుర్తి ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి కిష్టారెడ్డి సేవలు మరవలేనివని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేవారని నాయకులు గుర్తు చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు లాయక్‌అలీ, రమేశ్, భిక్షపతి, రామచంద్రయ్య, కేశవులుగౌడ్, రాజాగౌడ్, వెంకటేశ్, ఇమ్రాన్‌బాబా, జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగకు వినతిపత్రం అందజేస్తున్న బాధితుడి తల్లిదండ్రులు

మాడ్గుల, ఆగస్టు 18: ఇటీవల అర్కపల్లి గ్రామానికి చెందిన లింగం మాదిగను అదే గ్రామానికి చెందిన యాచారపు జగతయ్య గౌడ్, యాచారపు బిక్కయ్య గౌడ్, సుద్దపల్లి గ్రామానికి చెందిన బాలరాజుగౌడ్ పాత కక్షలు మనుసులో పెట్టుకొని ఈ నెల 11న కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో గాయపడిన లింగం మాదిగ హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం బాధితుడి తల్లిదండ్రులు సాలమ్మ రాములు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగను కలిసి దాడి జరిగిన పరిస్థితులను వివరించి దుండగులపై కఠిన చర్యలు తీసుకునేలా చేయాలని మందకృష్ణకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన మందకృష్ణమాదిగ దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని బాధితులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షుడు జగన్, శంకర్ పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు

బొంగుకూరులో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్న చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి

ఆదిబట్ల, ఆగస్టు 18: ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగుకూరు గ్రామంలో ఆదివారం ఊరపోచమ్మ, మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. ఈ ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డితో పాటు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని పోచారం, నాగన్‌పల్లి, నెర్రపల్లి గ్రామాల్లో ఆదివారం పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

గిరిజన సంస్కృతిని చాటి చెప్పేదే తీజ్ పండుగ

తీజ్ పండుగ ఉత్సవంలో పాల్గొన్న మురుకుంట్ల అరవింద్ శర్మ, తదితరులు

ఆర్కేపురం, ఆగస్టు 18: గిరిజన సంస్కృతిని చాటి చెప్పేది తీజ్ పండుగ అని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ బంజారా బస్తీలో గుడి పూజారి బాలు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన తీజ్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరువు నుంచి కాపాడే ప్రకృతి పండుగ తీజ్ అన్నారు. తీజ్‌ను ఎనిమిది రోజుల పాటు పూజించి తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారని చెప్పారు. బతుకమ్మను పూజలతో అలంకరించినట్లే తీజ్‌లో గోధుమ మొలకలను పూజించడం లంబాడీల ఆనవాయితీ అని పేర్కొన్నారు. బంజారాల సంస్కృతికి దర్పణం ఈ తీజ్ ఉత్సవం అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీమన్నారాయణ, జాహెద్, కృష్ణానాయక్, దశరథనాయక్, శ్రీనునాయక్, శుక్రు నాయక్, దస్రు నాయక్, రవి నాయక్, కవిత, లక్ష్మి ఉన్నారు.

కడ్తాల్: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, గౌడ సంఘం నాయకులు



సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గౌడ సంఘం నాయకులు



సర్దార్ పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

మహనీయుడు సర్దార్ పాపన్న

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కాలె యాదయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నివాళులర్పించిన పలుపార్టీల, గౌడసంఘం నాయకులు

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 18: పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి ఆదివారం గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాటం చేసిన సర్దార్ పాపన్న అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి సర్దార్ పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మణికొండ రంగయ్యగౌడ్, గోవర్ధన్‌గౌడ్, ప్రకాశ్‌గౌడ్, అశోక్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, శివశంకర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, రాములుగౌడ్, ఆంజనేయులుగౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, రాజుగౌడ్, కుమార్‌గౌడ్ భానుచందర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు సర్దార్..

పేద అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన సర్దార్ పాపన్నగౌడ్ అందరికి ఆదర్శప్రాయుడని షాద్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. సర్దార్ పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ సమీపంలో

ఇబ్రహీంపట్నంరూరల్: పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘంనాయకులు

షాబాద్‌లో పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ ఐక్యసాధన సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్

మొయినాబాద్‌లో పాపన్నగౌడ్ జయంతిని నిర్వహిస్తున్న గౌడ కులస్తులు

లష్కర్‌గూడ గ్రామంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీటీసీ సాయికుమార్‌గౌడ్



చేవెళ్లటౌన్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

ఉన్న ఆయన విగ్రహానికి ఆదివారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, గౌడ సంఘం నాయకులతో నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు ప్రభుత్వ దవాఖానలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రజినీకాంత్‌గౌడ్, విజయ్, గిరి, శివశంకర్, శ్రావణ్, అభిలాష్, ఉదయ్, ప్రశాంత్, అవినాష్, ప్రవీణ్, సుధాకర్, నర్సింహ, రాము, రాజేందర్ పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో గౌడ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు మాలే మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. చరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని నాయకులు ఆవిష్కరించారు. తలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ స్థానిక గౌడ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీసీబీ సభ్యుడు బాలాజీసింగ్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, కల్వకుర్తి నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షుడు అల్లాజీగౌడ్, మాజీ ఎంపీపీ నిర్మలశ్రీశైలంగౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు యాదయ్యగౌడ్, శ్రీశైలంగౌడ్, కేశవులుగౌడ్, భాస్కర్‌రెడ్డి, లాయక్‌అలీ, రాజేందర్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, కందికంటి ప్రవీణ్‌గౌడ్, జగన్‌గౌడ్, నర్సింహాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శివగౌడ్, డాక్టర్ రమేశ్, రాఘవేందర్, రాములుగౌడ్, రమేశ్‌గౌడ్, నర్సింహ, బీచ్చానాయక్, కృష్ణ, హరీశ్‌గౌడ్, గణేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, చిన్నాగౌడ్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణగౌడ్, శేఖర్‌గౌడ్, రవీందర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, కృష్ణగౌడ్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణ వీరత్వానికి ప్రతీక పాపన్న..

చేవెళ్లటౌన్ : తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల గౌడ సంఘం నాయకులు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నరం వేర్వేరుగా నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బండారి శైలజాఅగిరెడ్డి, మధుసూదన్‌గుప్తా, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శర్వలింగం, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, ఎంపీటీసీలు రాములు, వసంతం, మాజీ ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్ యాదవ్, యాదయ్య, చేవెళ్ల మండల గౌడ సంఘం నాయకులు రాఘవేందర్‌గౌడ్, రాములు గౌడ్, శంకర్ గౌడ్, సాయికిరాణ్‌గౌడ్, అంజయ్యగౌడ్, ప్రకాస్‌గౌడ్, రామచంద్రయ్యగౌడ్, మాధవగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జైపాల్‌గౌడ్, మహిళా నాయకురాలు సమంతరెడ్డి, యాదవ్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ..

చేవెళ్ల మండల కేంద్రంలోని పాపన్నగౌడ్ విగ్రహానికి సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ నివాళులర్పించారు.

కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ పాల్గొన్నారు.

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నియోజకవర్గ, మండల అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్, నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతిని వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గంగా రవి, పరమేశ్, నారాయణ, వెంకటయ్య, వెంకటయ్య, కుమార్ గౌడ్, యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు బాలస్వామి, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు రాము, నాయకులు రాములు, సాయిలు, చందూనాయక్, వెంకటేశ్, అల్లాజీ, భాస్కర్, యాదయ్య, రంజిత్, ఆనంద్, శివకుమార్, దేవేందర్, మహేశ్ పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : మున్సిపాలిటీ పరిధి కోహెడలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని కోహెడ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండంలోని వెలజర్ల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెలిజర్ల మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, గౌడసంఘం నాయకులు, గ్రామస్తులు అనిమీగౌడ్, అఖిల్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, రాజు, వెంకటేశ్, శివరాజ్‌గౌడ్, జంగారీ రవి, సాయి, శంకరయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : నియోజకవర్గంలో పాపన్న విగ్రహాలు, చిత్రపటాలకు పలుపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గౌడసంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన జయంతిలో గౌడసంఘం నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, పల్లె గోపాల్‌గౌడ్, శేఖర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, అశోక్‌గౌడ్‌తో పాటు పలువురు సర్దార్‌సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు.

మాడ్గుల :

మండల పరిధిలోని ఆవురుపల్లి గ్రామంలో పాపన్నగౌడ్ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ ఎంపీటీసీ కొత్తపాండు గౌడ్, గౌడ సంఘం నాయకులు గౌని నర్సింహగౌడ్, లాలయ్యగౌడ్, సత్యంగౌడ్, రమేశ్‌గౌడ్, జంగయ్య గౌడ్, శివగౌడ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : పాపన్న జయంతిని మండల పరిధిలోని రాయపోల్, దండుమైలారం, రాయపోల్, కప్పాడు, చర్లపటేల్‌గూడతో పాటు పలు గ్రామాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు గౌడ సంఘం నాయకులు నివాళులర్పించారు.

షాబాద్ : మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా విగ్రహానికి ఐక్యసాధన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, సంఘం సభ్యులు గజేందర్‌గౌడ్, పరిగి గణేశ్‌గౌడ్, శివలింగంగౌడ్, కొండా రాజు గౌడ్, అశోక్‌గౌడ్, అవిలాశ్‌గౌడ్, శివరాజ్‌గౌడ్, సాయిచరణ్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, కృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గిరీశ్‌కుమార్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, కిష్టయ్యగౌడ్, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మొయినాబాద్ : మొయినాబాద్ మండల కేంద్రంలో గౌడ్ సంఘం మండల అధ్యక్షుడు అంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి

ఆమనగల్లులో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లులో పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు

పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు, నాయకులు



ఇబ్రహీంపట్నంలో పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు

మాడ్గుల : ఆవురుపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న గౌడ సంఘం నాయకులు

పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. చిలుకూరు, సురంగల్ గ్రామాల్లో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోంపల్లి అనంతరెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోహన్‌గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు మాణెయ్య, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి నరిసంహగౌడ్, బీజేపీ నాయకులు వెంకటేష్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణగౌడ్, నాయకులు నర్సింహగౌడ్, ప్రభుగౌడ్, సత్యనారాయణగౌడ్, సుభాష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, మహేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, మధుగౌడ్, వీన్‌గౌడ్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : లష్కర్‌గూడ గ్రామంలో మాజీ ఎంపీటీసీ సాయికుమార్‌గౌడ్ పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పోచయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి దర్శన్‌గౌడ్, మాజీ వార్డు సభ్యుడు శ్రీధర్‌గౌడ్, నాయకులు భిక్షపతియాదవ్, జంగమయ్యగౌడ్, రవిగౌడ్, జంగమయ్యగౌడ్, యాదయ్య, గిరీశ్‌గౌడ్, లింగస్వామిగౌడ్, ఎండీ ఆసీఫ్, లక్ష్మణ్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీ ధర్మభిక్షంగౌడ్ విగ్రహం వద్ద సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి స్థానిక గౌడ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌గౌడ్, రాజేశ్‌గౌడ్, ఎండీ గౌస్‌పాషా, బాల్‌రాజ్, నాగరాజు, ప్రశాంత్, అంజయ్య పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

ఆకట్టుకున్న శ్రీరామ భక్త హనుమాన్

శ్రీరామ భక్త భనుమాన్ పౌరాణిక పద్య నాటికలో ఓ సన్నివేశం

వనస్థలిపురం, ఆగస్టు 18: శ్రీరామ భక్త హనుమాన్ పౌరాణిక పద్యనాటకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. నటుల అభినయం, హావభావాలు మంత్రముగ్ధులను చేశాయి. రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతున్న పౌరాణిక పద్య నాటిక పోటీల్లో ఆ ప్రదర్శన నిర్వహించారు. ఎన్జీవోస్ కాలనీలోని చంద్రకళా వేదికపై ప్రదర్శనలు జరుగుతున్నాయి. రెండో నాటికగా శ్రీకృష్ణాంజనేయ యుద్ధం నాటకాన్ని ప్రదర్శించారు. ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరై పోటీలను తిలకించారు. కార్యక్రమంలో జజ్జి కృష్ణమూర్తి, పంపన వెంకటేశ్వరరావు, సోమయాజులు, సూర్యనారాయణ, అచ్యుతరామయ్య, పుండరీకాక్షుడు, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

24న మలక్‌పేటలో మెగా జాబ్ మేళా

సైదాబాద్, ఆగస్టు 18: పాతబస్తీలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించటమే లక్ష్యంగా ఈ నెల 24న శనివారం మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. మెగా జాబ్ మేళాలో 60కి పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని, వీటిలో ఐటీ సెక్టార్‌కు సంబంధించిన కంపెనీలతో పాటు, ఫార్మా, హెల్త్‌కేర్, ఆటోమొబైల్, బీపీవో వంటి అనేక కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. జావా, డాట్ నెట్, పైథాన్, డేటా ఎంట్రీ, కస్టమర్ కేర్, ఎగ్జిక్యూటివ్, టెలీకాలర్స్, నర్సింగ్, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్ వంటి అనేక రంగాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ జాబ్‌మేళాకు 10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, బీఎస్సీ, పీజీ, డిప్లమా, బీటెక్, ఎం.టెక్ చదివిన వారంతా తమ పేర్లను క్యూఆర్ కోడ్ స్కానర్‌ను స్కాన్ చేసి తమ వివరాలను నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలన్నారు. చాదర్‌ఘాట్ నయాగారా హోటల్ సమీపంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో నిర్వహించే జాబ్‌మేళాను ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

అర్ధరాత్రి స్నాచింగ్‌కు యత్నం.. విఫలం

ప్రతిఘటించిన బాధితుడు.. కిందపడిన చైన్ సెల్‌ఫోన్ లాక్కొని పరార్

వెంగళరావునగర్, ఆగస్టు 18 : అర్ధరాత్రి రోడ్డుపై వెళ్లున్న ఓ వ్యాపారిని గుర్తు తెలియని ఇద్దరు దొంగలు అడ్డగించి అతని మెడలోని చైన్‌ను లాక్కోవడానికి యత్నించి విఫలం చెంది.. సెల్‌ఫోన్ తీసుకుని పరారయ్యారు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం..ఎల్లారెడ్డిగూడ జయప్రకాశ్‌నగర్‌కు చెందిన బోయ ఆంజనేయులు కొబ్బరికాయల హోల్‌సేల్ వ్యాపారి. శనివారం రాత్రి ఒంటి గంట సమయంలో రహ్మత్‌నగర్ నుంచి ఎల్లారెడ్డిగూడకు బయలుదేరాడు. యూసుఫ్‌గూడ జానకమ్మతోట వద్దకు రాగానే గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి వ్యాపారి మెడలోని బంగారు చైన్‌ను లాక్కోడానికి ప్రయత్నించారు. ఈక్రమంలో జరిగిన పెనుగులాటలో చైన్ కిందపడగా.. సెల్‌ఫోన్‌ను లాక్కోని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఆర్‌నగర్‌లో యువకుడి గొలుసు..

వెంగళరావునగర్, ఆగస్టు 18 : రాత్రి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ యువకుడి మెడలోని గెలుసును లాక్కోని పరారయ